- ఉత్తర గాజాపై బాంబు దాడి.. 87 మంది మృతి
- యుద్ధానికి సిద్ధంకండి.. ఆర్మీకి జిన్‌పింగ్ ఆర్డర్
- ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చు: ఎలాన్ మస్క్
- అయోధ్య కేసుపై దేవుడిని ప్రార్థించా: సీజేఐ
- 2028లోపు మళ్లీ నేనే సీఎం: కుమారస్వామి

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



సోమవారం MONDAY 21.10.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 136 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

సోమవారం, సూర్యోదయం: 6-11, సూర్యాస్తమయం: 5-50. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు ఆశ్వయుజ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 2-30 వరకు. నక్షత్రం: రోహిణి ఉదయం 6-50 వరకు, తదుపరి మృగశిర తెల్లవారుజామున 5-50 వరకు. వర్జ్యం: పగలు 12-12 నుంచి పగలు 1-45 వరకు. రాహుకాలం: ఉదయం 7-38 నుంచి ఉదయం 9-06 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-23 నుంచి పగలు 1-10 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-43 నుంచి పగలు 3-29 వరకు. అమృతకాలం: రాత్రి 9-24 నుంచి రాత్రి 10-56 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఆది, అంతం.. మూసీ మోసం!

- సర్కార్ సహకారంతో మూసీపై అదానీ పిడుగు
- రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీకి ఏర్పాట్లు
- నదీజలం విషతుల్యం.. 4 మండలాల్లో ఎఫెక్ట్
- రేవంత్ ప్రభుత్వంపై తిరగబడుతున్న ప్రజలు

## దామగుండంలో గొడ్డలివేటు.. రామన్నపేటలో కాలుష్యపుకాటు


**ఇటు మొదలు, అటు చివర.. రెండుచోట్లా మోసమే!**

**ఒకవైపు పునరుజ్జీవమంటూనే ఉరితాడు పేనుతున్నరు!**

**మరోవైపు ప్రక్షాళన అంటూనే విషతుల్యం చేస్తున్నరు!**

**ఆద్యంతాలను దెబ్బ తీసి.. మధ్యలో 'ఆపరేషన్ మూసీ'!**

**కాంగ్రెస్ సర్కారే తలారి.. 'పునరుజ్జీవం' ఓ గారడీ!**




మూసీ జన్మస్థలమైన అనంతగిరి అడవుల్లోనే దానికి మరణశాసనం రాస్తున్నది రేవంత్ సర్కార్. దామగుండంలో రాడార్‌స్టేషన్ పేరిట లక్షలాది వృక్షాలను నరికివేయబోతున్నది. ప్రజల ఆందోళనను, పర్యావరణవేత్తల అభ్యంతరాలను పెడచెవినపెట్టి నదినే ప్రశ్నార్థకం చేస్తున్నది. తొలి అడుగుపైనే గొడ్డలివేటు వేస్తున్నది.

**నదికి పురిట్లో పాతరేయడమేనా పునరుజ్జీవం?**

నల్లగొండ జిల్లా రామన్నపేటలో మూసీతీరంలో డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్ పెడ్తామని భూములు సేకరించిన అదానీ సంస్థ.. ఇప్పుడు సిమెంట్ ఫ్యాక్టరీకి సిద్ధమైంది. కొత్త దోస్తుకు వంతపాడుతున్న రేవంత్ సర్కార్.. అందుకు అన్ని అనుమతులూ ఇచ్చింది. 2 లక్షల మంది ప్రజల అన్నంలో బూడిదబోసే ఆ పరిశ్రమను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాగునీటికి, పొలాలకు ఆధారమైన నీళ్లు కలుషితం అవుతాయన్నది వారి ఆందోళన. కానీ ప్రభుత్వం చెవినపెట్టడం లేదు. నల్లగొండ ప్రజలు మూసీ మురికినీళ్లు తాగాల్నా అని ప్రశ్నిస్తున్న సీఎం.. అదే జిల్లాలో నదిని మరింత కాలుష్యమయం చేసే పరిశ్రమకు మద్దతిస్తున్నారు. › 10

**ముక్కుమూసుకునేలా చేయడమేనా మూసీ ప్రక్షాళన?**




అబద్ధానికి అంతుండాలె. పొంతనైనా ఉండాలె. మూసీపై రేవంత్ అబద్ధాలకు అంతూలేదు.. పొంతూ లేదు!

**అడవిని తుడిచి నదికి జీవం పోస్తారట!**

**కాలుష్యాన్ని నింపి ప్రక్షాళన చేస్తారట!**

దామగుండం, రామన్నపేట.. రెండు ఆందోళనలూ నదీపరిరక్షణ కోసమే! వాటిపై పెదవివిప్పని ప్రభుత్వం, మొండిగా మూసీని ముంచేందుకు సిద్ధమైంది. ఒకవైపు నది జన్మస్థలాన్ని దెబ్బతీసి.. మరోవైపు ఎక్కడ ప్రజలకు నీళ్లివ్వాల్నో అక్కడ కలుషితం చేసి.. మధ్యలో ఉన్న 55 కిలోమీటర్లు మాత్రం తళుక్కుమనేలా మెరిపిస్తామని సర్కారు నమ్మబలుకుతున్నది. అందుకు పేదల ఇండ్లు పడగొడ్తానని తొడగొడ్తున్నది.

**కార్పొరేట్‌కు రెడ్‌కార్పెట్ పరిచి మూసీపై కఫన్!**

**ఇదీ సర్కారు హిపోక్రసీ!**

**రెజువనేషన్ చేతలకు నుసి!**



సూర్యాపేటలో ఆదివారం బీఆర్‌ఎస్ శ్రేణులు, రైతులతో కలిసి రేవంత్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

# సర్కార్ ధోకాపై సమరం

- 'రైతు భరోసా' ఎగవేతపై నిరసనల వెల్లువ
- రాష్ట్రవ్యాప్తంగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన
- మండల కేంద్రాల్లో రైతులతో కలిసి రాస్తారోకో
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనం
- అడ్డుకున్న పోలీసులు..ఆగని ఆందోళనలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం వానకాలం సీజన్ ముగుస్తున్నా రైతుభరోసా పథకంలో పంట సాయం అందించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ శ్రేణులు అన్ని › 2వ పేజీలో

### యాసంగికీ భరోసా లేనట్టే!

- అభిప్రాయ సేకరణే పూర్తి చేయని సబ్ కమిటీ
- నాలుగు నెలలు గడుస్తున్నా పత్తాలేని నివేదిక
- ఇప్పటికే వానకాలం రైతుబంధుకు రాంరాం › 2

# నిరసనపై ఉక్కుపాదం

- నిరుద్యోగుల గొంతునొక్కిన రేవంత్ సర్కార్
- గోడు చెప్పుకొనే అవకాశమివ్వకుండా దౌర్జన్యం
- ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతుండగానే అరెస్టులు › 7
- అభ్యర్థుల్ని తప్పుదోవ పట్టించేందుకు కాంగ్రెస్ యత్నం
- జీవో-29తో నష్టం లేదంటూ పీసీసీ చీఫ్ ప్రకటన
- చుట్టాలకు కొలువులు కట్టబెట్టేందుకు కుట్ర: దాసోజు

**నేటి నుంచి 46 కేంద్రాల్లో గ్రూప్-1 మెయిన్స్**

- ఉదయం 11 గంటలకు సుప్రీం కోర్టులో విచారణ



హైదరాబాద్ అశోక్‌నగర్‌లో మీడియాతో మాట్లాడుతుండగానే గ్రూప్-1 అభ్యర్థులను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

## కేసీఆర్‌కే జనం జై

- రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కారుదే జోరు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీఆర్‌ఎస్‌కే ప్రయోజనం › 5
- ఆరు గ్యారెంటీలు, రుణమాఫీపై గుర్రుగా మహిళలు, రైతులు
- కాంగ్రెస్ అంతర్గత సర్వేలో వెల్లడి
- ఫిరాయింపు నేతల సెగ్మెంట్లలో రహస్యంగా సమాచార సేకరణ



## జమ్ము కశ్మీర్‌లో ఉగ్ర ఘాతుకం

- వలస కార్మికులపై కాల్పులు
- ఒక డాక్టర్, ఐదుగురి మృతి
- పలువురికి తీవ్రగాయాలు
- ఇది పిరికిపందల చర్య: సీఎం ఒమర్ అబ్దుల్లా › 6





NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb FRESH CHICKEN Vencobb No.1 Tastiest Chicken | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 72 | 120 | 206 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 142 | 234 |

Conditions Apply.

Issued in the interest of consumers

